పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి....

- కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహీనుద్దీన్.... 02

సంగారెడ్డి మెదక్

శనివారం 31 అక్టోబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:15

త్రాగునీరు వృధా చేయవద్దు

- జిల్లాలో ఎల్ నీ నో ప్రభావం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పటిష్ట ప్రణాళిక
- ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలి
- వి బి జి రామ్ ఉపాధి పనులలో కూలీలను పెంచాలి
- కలెక్టర్ ప్రతిమా సింగ్

అక్టోబర్ 30 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

త్రాగునీటితో వృధా చేయొద్దని, ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శుక్రవారం కౌడిపల్లి మండలం ధర్మసాగర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, గ్రామంలోని నీటి వనరుల లభ్యత ఇందిర ఇండ్లు వి బి జి రామ్ పనులపై ఎంపీడీవో తో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమీక్షించారు. మిగతా 2 లో

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

- సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతుల ప్రదానం.. పోలీసు కానిస్టేబుల్ ప్రసాద్ పాటల ఆవిష్కరణ- రామాయంపేటలో రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభించిన మెదక్ ఎస్పీ.డి. వి. శ్రీనివాస రావు

అక్టోబర్ 30 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడటం గొప్ప సేవ అని, రక్తదాతలు దేవుడి రూపంలో వచ్చి ప్రాణదానం చేసిన వారితో సమానమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రామాయంపేటలో లయన్స్ క్లబ్, తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో, రామాయంపేట సర్కిల్ పోలీసుల సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. మిగతా 2 లో

సైబర్ నేరాలపై అవగాహనకు మెదక్‌లో ఫ్లాష్ వాక్

- సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి- జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

అక్టోబర్ 30 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, వాటి బారిన పడకుండా అప్రమత్తం చేయడమే లక్ష్యంగా మెదక్ పట్టణంలో శుక్రవారం ఫ్లాష్ వాక్ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు జెండా ఊపి ఫ్లాష్ వాక్‌ను ప్రారంభించారు. మిగతా 2 లో

సైబర్ నేరాలపై అవగాహనకు మెదక్‌లో ఫ్లాష్ వాక్

మొదటిపేజీ తరువాయి

అంబేద్కర్ చౌరస్తా నుంచిరామాలయం మీదుగా రాందాస్ చౌరస్తా వరకు ఈ ఫ్లాష్ వాక్ కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాలు, నకిలీ లింకులు, పెట్టుబడుల పేరుతో మోసాలు, డిజిటల్ అరెస్టుల పేరుతో బెదిరింపుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారం వెల్లడించవద్దని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని కోరారుసైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,, డీఎస్పీలు సుభాష్ చంద్రబోస్, రంగనాథ్, సీఐలు మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

మొదటిపేజీ తరువాయి

అనంతరం రామాయంపేట పోలీసులు నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. షీ టీమ్స్ అవగాహన, సైబర్ భద్రతపై కానిస్టేబుల్ ప్రసాద్ రచించిన పాటలను ఆవిష్కరించి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో విధి నిర్వహణలో సంఘ విద్రోహ శక్తుల చేతిలో 14 మంది పోలీసులుఅమరులయ్యారని తెలిపారు. వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందించి ప్రాణాలు కాపాడాలనిపిలుపునిచ్చారు. ప్రస్తుతం సమాజాన్ని డ్రగ్స్, సైబర్ నేరాలు తీవ్రంగా పట్టిపీడిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐ సైదా, ఎస్సైలు బాలరాజు, రాజేష్, శివానందం, చైతన్య కుమార్ రెడ్డి, సృజన, పోలీసు సిబ్బంది, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ సభ్యులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

త్రాగునీరు వృధా చేయవద్దు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ నీ నో ప్రభావం వల్ల త్రాగు నీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నందున, ప్రజలందరూ త్రాగునీటిని వృధా చేయొద్దని, నీటిని సంరక్షించాలన్నారు. గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మొదటి ,రెండవ దశ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యి మొదలు పెట్టిన వారిని మోటివేషన్ చేసి,అధికారుల సూచనలతో తక్కువ ఖర్చుతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. బి వి జి రామ్ జి ఉపాధి హామీ పథకంలో అనేక రకాల పనులు ఉన్నాయని, ఉపాధి హామీ పనులలో కూలీల సంఖ్యను పెంచి ఉపాధి కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, స్థానిక సర్పంచ్, అధికారు లు తదితరులుపాల్గొన్నారు.

పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి....

మొదటిపేజీ తరువాయి

కొల్చారం, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి)

కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్ఐ మహమ్మద్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని, కులం పేరుతో ఎవరినీ దూషించకూడదని ఎస్ఐ సూచించారు. సమాజంలో సమానత్వం, పరస్పర గౌరవాన్ని పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోత్కు నిర్మల మల్లేశం, ఉపసర్పంచ్ మురళీధర్ రావు, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాలలపై అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయాలి అల్లాదుర్గ్ సివిల్ జడ్జి సుచరిత.

వేధింపులపై మౌనం వీడాలి.. ధైర్యంగా గొంతెత్తాలి..!

బోడ్మట్‌పల్లి పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సు..

టేక్మాల్, అక్టోబర్ 30: (ప్రజా జ్యోతి ప్రతినిధి.)

బాలలపై జరిగే లైంగిక వేధింపుల నివారణ, చిన్నారుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం టేక్మాల్ మండలంలోని బోడ్మట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'సురక్షిత్ బచ్చన్ అభియాన్'లో భాగంగా బోలో బతావో. బచావో' నినాదంతో 2012 పోక్సో చట్టంపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి అల్లాదుర్గ్ సివిల్ జడ్జి సుచరిత ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి చిన్నారికి విద్యార్థికి సురక్షితమైన బాల్యాన్ని అందించడం మనందరి సమాజ బాధ్యత అని స్పష్టం చేశారు. విద్యార్థులకు వ్యక్తిగత భద్రతతో పాటు, సురక్షిత స్పర్శ (గుడ్ టచ్), అసురక్షిత స్పర్శ (బ్యాడ్ టచ్)ల గురించి చట్టపరమైన అంశాలను సులభంగా వివరించారు.ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే భయపడకుండా, వేధింపులను మౌనంగా భరించకుండా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ధైర్యంగా తెలియజేయాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో చట్టపరమైన రక్షణ పొందడానికి ప్రతి విద్యార్థి పోక్సో చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అవినాష్ కుమార్, ఏఎస్ఐ శంకర్, లీగల్ సర్వీస్ సిబ్బంది ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాయిని జలాల్పూర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ....

- అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం....
- కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్.....

కొల్చారం, అక్టోబర్ 30(ప్రజాజ్యోతి)

నిరుపేదలకు, గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని నాయిని జలాల్పూర్ గ్రామంలో సర్పంచ్ దేవి సింగ్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగులగారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తప్పనిసరిగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇల్లు నిర్మించుకోకపోతే భవిష్యత్తులో ఇలాంటి పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. స్థానిక ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులను లబ్ధిదారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారి, హౌసింగ్ ఏఈ సుష్మ, పంచాయతీ కార్యదర్శి మౌనిక, జీపీఓ పద్మ, ఉపసర్పంచ్ వెంకట నరసింహులు, గణపురం సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యేసు రాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మయ్య, మండల నాయకులు రాయన్న, రాములు, మాజీ ఉపసర్పంచ్ గొల్ల వనజ పాండరి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు చిత్తారి సంతోషిని భాస్కర్, గంగ స్వామి, దుర్గయ్య, ప్రసాద్, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, యువ నాయకులు వడ్ల గణేష్, చిత్తారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

అక్టోబర్ 30 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నర్సాపూర్ ఏరియా ఆసుపత్రినీ డి సి హెచ్ శివ దయాలతో జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు.ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది అందుబాటు, విధుల హాజరుపై ఆరా తీశారు.సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. విధులకు సమయపాలనతో హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రణాళికలు రూపొందించి అందుకు అనుగుణంగా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టి పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఏరియాఆసుపత్రి సూపరిండెంట్ వంశి,డాక్టర్లు మీర్జా , గైనకాలజిస్ట్. ప్రేమ వర్ధిని,డాక్టర్ దుర్గా అనస్థీటిస్ట్ సివిల్ సర్జన్ రాము, వసుధ, వీణా ప్రియదర్శిని అన్ని నర్సింగ్ అధికారులు ల్యాబ్ టెక్నీషియన్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ..రాహుల్ గాంధీ సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

అక్టోబర్ 30 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగే రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు నర్సాపూర్ నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో బయలుదేరారు. బస్సుల ప్రారంభ కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శిలు పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, స్వాతి, మేఘామాల, సుధాకర్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో సవాలును సమష్టి కృషితో అధిగమిద్దాం

- ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

- అనవసర ఖర్చులకు కళ్లెం వేయాలి..

ప్రజలకు చైర్‌పర్సన్ బొంది రజని పిలుపు

తూప్రాన్, ప్రజాజ్యోతి అక్టోబర్ 30:

సూపర్ ఎల్ నినో ప్రభావం వల్ల భవిష్యత్తులో తలెత్తే పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రజలంతా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తూప్రాన్ మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజని రవీందర్ గౌడ్ కోరారు. నీటి వినియోగంలో క్రమశిక్షణ పాటించడంతో పాటు ఆర్థికంగా పొదుపు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కరోనా విపత్కర పరిస్థితులను ప్రజలంతా ఐక్యత, పరస్పర సహకారంతో అధిగమించిన విషయాన్ని గుర్తుచేశారు. అదే పట్టుదలతో రానున్న ఎల్ నినో సవాలును కూడా ఎదుర్కోవచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయంలో రైతులు, యువత, మహిళలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు.ఇంటి అవసరాల నుంచి వ్యవసాయ రంగం వరకు నీటిని అవసరమైన మేరకే వినియోగించాలని, ప్రతి నీటి చుక్కను కాపాడుకోవాలని సూచించారు. వ్యవసాయంలో నీటి పొదుపునకు దోహదపడే ఆధునిక పద్ధతులను అనుసరించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అనవసర ఖర్చులను తగ్గించుకుని ఆర్థికంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని పేర్కొన్నారు.వచ్చే పరిస్థితులపై ఆందోళన చెందకుండా అప్రమత్తతతో వ్యవహరించడం ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా పొదుపు చర్యలు చేపట్టినప్పుడే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని చైర్‌పర్సన్ తెలిపారు. నీటి సంరక్షణను సామాజిక బాధ్యతగా భావించి, ఐకమత్యంతో ముందుకు సాగితే ఎలాంటి సవాలునైనా అధిగమించవచ్చని బొంది రజని రవీందర్ గౌడ్ పేర్కొన్నారు.

మెదక్ ఆర్‌డీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

అక్టోబర్ 30 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

శుక్రవారం మెదక్ ఆర్‌డీఓ కార్యాలయంలో 34-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఆర్‌డీఓ మరియు ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్‌ఓ) డాక్టర్ కె. రామాదేవి ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం పొడిగింపు మరియు సవరించిన షెడ్యూల్ గురించి వివరించారు. నోటీసుల జారీ, విచారణ మరియు పరిష్కార ప్రక్రియ గడువును నవంబర్ 26వ తేదీ వరకు పొడిగించినట్లు, తుది ఓటర్ల జాబితాను నవంబర్ 30వ తేదీన ప్రచురించనున్నట్లుతెలియజేశారు.అదేవిధంగా నోటీసుల పరిష్కారానికి సంబంధించిన పెండింగ్ నివేదికను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ప్రస్తుతం కేవలం లి387 నోటీసులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయనిలి, వాటిని కూడా త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు.అలాగే ఫారం-6, ఫారం-6ఎ, ఫారం-7 మరియు ఫారం-8 దరఖాస్తుల పరిష్కార పురోగతి, వాటి ప్రస్తుత స్థితి గురించి వివరించారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్‌డీఓ డాక్టర్ కె. రమాదేవి కోరారు .ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు

పిల్లుట్లలో పౌర హక్కుల దినోత్సవం

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 30:

శివ్వంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో సర్పంచ్ బఱ్ర మురళీ గౌడ్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు,చట్టాలు,సమానత్వం,సామాజిక న్యాయం,కులవివక్ష నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కులం,మతం,ప్రాంతం వంటి భేదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవిస్తూ సమానత్వ భావనతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.సమాజంలో కులవివక్ష,అంటరానితనం వంటి సామాజిక దురాచారాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా పౌరులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు రాజ్యాంగం నిర్దేశించిన బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు.చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండాలని,ఎక్కడైనా వివక్ష లేదా హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.సమాన హక్కులు,సామాజిక న్యాయం, పరస్పర గౌరవం ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ షఫీ,ఎస్ఐ మధుకర్ రెడ్డి,నిరంజన్,వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు కళలు , సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

అక్టోబర్ 30 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లాలోని 31 పి యం శ్రీ పాఠశాలల విద్యార్థులకు కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా స్థాయి ఆర్ట్ అండ్ కల్చర్ పోటీలు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 31 పి యం శ్రీ పాఠశాలలకు చెందినవిద్యార్థులకు పాఠశాల స్థాయిలో ఈ పోటీలు నిర్వహించి అందులో ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. మొత్తం నాలుగు విభాగాలలో (ఆర్ట్ - డాన్స్ - మ్యూజిక్- క్రాఫ్ట్) నిర్వహించిన ఈ పోటీలలో ఒక్కొక్క పాఠశాల నుండి ఒక్కొక్క విభాగంలో ఒక్కొక్క స్టూడెంట్ , గైడ్ టీచర్లు పాల్గొనడం జరిగింది. ఇందులో ప్రతి విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు మెమొంటో మరియు ప్రశంస పత్రాలు అందజేశారు. నాలుగు విభాగాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు ఒక గైడ్ టీచర్ తో పాటు హైదరాబాదులో నవంబర్ 4వ తారీఖు నాడు రాష్ట్రస్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు కళల్లోనూ రాణించాలని ఆయన సూచించారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నృత్యం , సంగీతం ,వాయిద్య , సంగీతం ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కళలు ,సాహిత్యం వైపు దృష్టి మళ్లించడానికి ఇది ఒక చక్కని కార్యక్రమం అని తెలిపారు.

విజేతలు ...

ఆర్ట్ లో తేజస్విని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ (శంకరంపేట ఆర్) డాన్స్ లో వైష్ణవి, 10 వ తరగతి, జడ్పీ స్కూల్ (కూసంగి,)సంగీతంలో హర్షవర్ధన్ 8వ తరగతి గురుకుల పాఠశాల (తూప్రాన్)క్రాఫ్ట్ గోవర్ధన్, పదవ తరగతి, (గోమారం) ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు సీఎంఓ సుదర్శన్ మూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ,వివిధ అంశాలకు సంబంధించిన జడ్జిలు, నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా హనుమాన్ మందిర్ వార్షిక మహోత్సవం

- స్వామివారికి ప్రత్యేక అభిషేకం, హోమం..

భక్తులకు అన్నప్రసాద వితరణ

రాయికోడ్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామంలోని హనుమాన్ మందిర్‌లో శ్రీ ఆంజనేయ స్వామివారి వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజుల పాటు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి,అనంతరం హోమ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ మహోత్సవంలో గ్రామానికి చెందిన భక్తులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలుపూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమం భక్తుల ఉత్సాహం మధ్య విజయవంతంగా ముగిసింది.

పోతంశెట్టిపల్లిలో పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి.....

- క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిపై ఆరా....

కొల్చారం, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి)

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి పర్యటించి రైతుల పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో సాగు చేస్తున్న పంటలను సందర్శించి వాటి ప్రస్తుత పరిస్థితిని, పంటల ఎదుగుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పంట పొలాల్లో తిరుగుతూ పంటల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడం ద్వారా పంటల పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులకు వ్యవసాయ శాఖ అందించే సేవలు, సూచనలు క్షేత్రస్థాయిలో అందించేందుకు అధికారులు పంట పొలాలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. పంటల సాగు, నిర్వహణకు సంబంధించి రైతులకు అవసరమైన అవగాహన కల్పించడంలో వ్యవసాయ అధికారుల పర్యటనలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ టెక్నికల్ యాదగిరి, నాగ మాధురి, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు నిరోషా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలి

- కరువు నివారణ కోసం 10 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలి

- పీఎంపార్టీ జిల్లా కమిటి డిమాండ్ ..జిల్లా ఏవో యూనిస్ కు వినతి పత్రం

అక్టోబర్ 30 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రభుత్వం వెంటనే ప్రకటించి, 10 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజి ప్రకటించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ, కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మల్లేశం ప్రభుత్వాన్ని చేస్తూ జిల్లా ఏవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యవసాయం పై ఆధారపడిందన్నారు. జిల్లాలో సాగునీటి వనరులు కూడా పెద్దగా లేవు. వర్ష ఆదరిత పంటలే అధికంగా వేస్తారు. వర్షాలు లేక పోవడం వలన జిల్లాలోని 21 మండలాల్లో రైతులు వేసిన పంటలు ఎండిపోయినాయి.

కానీ ఒక్క మనోహరాబాద్ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించడం అన్యాయమన్నారు. ప్రభుత్వ నిర్ణయం జిల్లాలోని రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు.పంటలు ఎండిపోవడంతో రైతులు పెట్టుబడికి పెట్టిన సహాయం కూడా అందె పరిస్థితి లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు.కరువు నేపథ్యంలో ప్రతి ఎకరాకు రూ ,,50,000/ ఆర్థిక సహాయం చేయాలి.కాని రాష్ట్ర ప్రభుత్వం కరువు జిల్లాగా ప్రకటించడంతో మెదక్ జిల్లా కు తీవ్ర అన్యాయం చేసిందన్నారు..ఏరకంగా చూసిన మెదక్ జిల్లాలో ప్రజల జీవనోపాధికి సరిపడ వసతులు లేవు.మెదక్ జిల్లాలో పరిశ్రమలు కూడాలేవు.అయినప్పటికీ మెదక్ జిల్లా లోని మండలాల నుండి ఇతర ప్రాంతాలకు సంగారెడ్డి, మేడ్చల్,హైదరాబాద్ వంటి ప్రాంతాలకు నిత్యం కూలీ పనులకు వెళ్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా శాస్త్రీయంగా పునరాలోచించి మెదక్ జిల్లాలోనీ అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలనీ వారు ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు.వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం జిల్లా ప్రజలకు నష్టం చేస్తుందన్నారు. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులపై ప్రత్యేక అధ్యయనం చేయాలనీ.,రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ప్రకటించిన కరువు మండలాలపై పునరాలోచన చేయాలని, 21 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలనీ వారు కోరారు. జిల్లాలో ఉన్న మంత్రులు, ఎంఎల్ఏలు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి 21 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేలా ఒత్తిడి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా పార్టీ సభ్యులు దుర్గ, షౌకత్, వెంకట్ పాల్గొన్నారు.

శివ్వంపేట మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో

స్వచ్ఛత అభియాన్

పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి..

చిన్నారులకు సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యం

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 30:

శివ్వంపేట మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి హేమాభార్గవి ఆదేశాల మేరకు మండలవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల లోపల,బయట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత పనులు చేపట్టారు.కేంద్రాల్లో పేరుకుపోయిన అనవసర వస్తువులు,వ్యర్థ సామగ్రిని తొలగించి పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.చిన్నారులకు ఆహ్లాదకరమైన,ఆరోగ్యకరమైన,సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేలా చర్యలు తీసుకున్నారు.పిల్లలకు ప్రమాదం కలిగించే వస్తువులు కేంద్రాల్లో ఉంటే వెంటనే తొలగించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.అదేవిధంగా కేంద్రాల పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు,అనవసర సామగ్రి,ఇతర వ్యర్థాలను గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేశారు,అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటిస్తూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో చెండి అంగన్వాడీ కేంద్రం వద్ద ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంతోష,పంచాయతీ కార్యదర్శి వీణా తదితరులు పాల్గొన్నారు.

తుక్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ నిర్వహించిన.....

- గ్రామ సర్పంచ్ దోడ్ల ఆంజనేయులు....

కొల్చారం, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి)

కొల్చారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో లబ్దిదారులు భవాని సురేష్ ఇందిరమ్మ ఇండ్లకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. గ్రామంలో పేదవారికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని గ్రామ సర్యంచ్ దొడ్ల ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆరే రవీందర్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు,పేదవారికి ప్రభుత్య పథకాలు అందిస్తామని సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు గ్రామంలోని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్వహణ చేసి అందిస్తాం అని తెలిపారు. గ్రామంలో ఎవరూ ఇల్లు లేకుండా ఉండకూడదు ప్రజల అందరి సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తాం అని గ్రామ సర్పంచ్ దొడ్ల అంజనేయులు అన్నారు.

కమ్యూనిటీ భవనాలు కాలనీల సమష్టి ఐక్యతకు ప్రతీకలు

- వందనపురి కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ - ముఖ్య అతిథిగా హాజరైన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్- భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని భరోసా

అమీన్‌పూర్(ప్రజాజ్యోతి)

ప్రతి కాలనీలో కమ్యూనిటీ భవనాల నిర్మాణం ఎంతో ఆవశ్యకమని, అవి కాలనీవాసుల ఐక్యతకు, సమష్టి జీవనానికి వేదికలుగా నిలుస్తాయని అమీన్‌పూర్ పురపాలక సంఘ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పేర్కొన్నారు. బీరంగూడ పరిధిలోని వందనపురి కాలనీలో నూతనంగా నిర్మించతలపెట్టిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు కాలనీ పెద్దలతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ... ఒక కాలనీ పురోగతి సాధించాలంటే మౌలిక వసతులతో పాటు ప్రజలందరూ ఒకచోట కలుసుకునేందుకు ఇలాంటి కమ్యూనిటీ భవనాలు అత్యంత కీలకమన్నారు. ఈ భవనం కేవలం శుభకార్యాలకే పరిమితం కాకుండా, పిల్లల విద్యా సంబంధిత కార్యక్రమాలకు, మహిళల సమావేశాలకు, వయోవృద్ధులు విశ్రాంతిగా గడిపేందుకు, కాలనీ సమస్యలపై చర్చించుకునేందుకు బహుళార్థ సాధకంగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. అందువల్ల ప్రతి కాలనీలో ఇలాంటి భవనాలు ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.వందనపురి కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు తన వంతు సహకారాన్ని తప్పక అందిస్తానని, ఎల్లవేళలా కాలనీ అభివృద్ధికి అండగా ఉంటానని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, ప్రముఖులు, స్థానిక మహిళలు, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు , మత్తు పదార్థాల నియంత్రణకు

పటిష్ట చర్యలు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ నగేష్

అక్టోబర్ 30 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు , మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించి ప్రమాదాల సంఖ్యను తగ్గించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులనుఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ, మత్తు పదార్థాల నియంత్రణ సమావేశంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై, మత్తు పదార్థాలు నియంత్రణపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మత్తు పదార్థాలు నియంత్రించి, యువత మత్తుకు బానిస కాకుండా చూడాలని, బ్లాక్ స్పాట్లను గుర్తించాలని ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో విశ్లేషించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలతో సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.లిరహదారులపై భారీ వాహనాల పార్కింగ్‌ను నియంత్రించాలిఅదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ....భారీ వాహనాలను రహదారులపై పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని సూచించారు.రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నివారణకు సమన్వయంతో పనిచేయాలనిసూచించారు. సమావేశంలో

జెడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు,సంబధిత ఏ సి పి లు,ట్రాఫిక్అధికారులు,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారు, తదితర రోడ్ భద్రత కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై కళాజాత ప్రదర్శన.. ప్రజలకు అవగాహన

నీటి పొదుపు,పంటల సాగు, విద్యుత్ వినియోగంపై ప్రజలకు సూచనలు

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 30:

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో ఎదురయ్యే వాతావరణ మార్పులు,ఎండ తీవ్రత,నీటి ఎద్దడి వంటి సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని మాగ్దుంపూర్ గ్రామంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి రామచంద్రరాజు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో కళాకారులు తమ ప్రదర్శన ద్వారా ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ గత వర్షాకాలంలో సాధారణం కంటే సుమారు 20 శాతం తక్కువ వర్షపాతం నమోదైన నేపథ్యంలో జలాశయాలు,చెరువులు,ఇతర నీటి వనరుల్లో నీటి నిల్వలు తగ్గిపోయాయని వివరించారు. రానున్న రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని,అందుబాటులో ఉన్న నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.అదేవిధంగా ఎండ తీవ్రత పెరిగే పరిస్థితుల్లో పశువులు,మేకలు,గొర్రెల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పశువులను ఎక్కువ సమయం నీడలో ఉంచాలని,ఉదయం చల్లని వేళల్లో మాత్రమే మేతకు తీసుకెళ్లాలని తెలిపారు.వాటికి తగినంత తాగునీరు అందిస్తూ ఎండ వేడి నుంచి రక్షించుకోవాలని వివరించారు.వాతావరణ మార్పుల కారణంగా వేసవి తీవ్రత ముందుగానే ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కళాకారులు సూచించారు.

ముఖ్యంగా నీరు,విద్యుత్ వినియోగంలో పొదుపు పాటించాలని, విద్యుత్‌ను అనవసరంగా వృథా చేయకుండా అవసరమైనప్పుడే వినియోగించాలని అవగాహన కల్పించారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే నీటి సంరక్షణ,పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ పొదుపు చర్యలు చేపట్టాలని కళాజాత ద్వారా ప్రజలకు సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు కొమ్ముల శేఖర్ గౌడ్,నేనావత్ మదన్ సింగ్,ధరావత్ రాజు,శివోళ్ల కృష్ణ,కారంగుల మాధవి తదితరులు తమ కళా ప్రదర్శనతో ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మన్నాసన్పల్లిలో అక్రమ వెంచర్లపై పంచాయతీ అధికారుల కొరడా!

- ప్రజా జ్యోతి కథనానికి స్పందన..

అక్రమ నిర్మాణ పనులు నిలిపివేసిన ఎంపీఓ యాదగిరి..

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని వెంచర్ నిర్వాహకులకు హెచ్చరిక..

కొండాపూర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:

కొండాపూర్ మండలం మన్నాసన్పల్లి గ్రామ శివారులో అనుమతులు లేకుండా చేపడుతున్న వెంచర్ల నిర్మాణాలపై మండల పంచాయతీ అధికారులు స్పందించారు. ప్రజా జ్యోతి జాతీయ దినపత్రికలో ఈ నెల 30న ప్రచురితమైన "మన్నాసన్పల్లిలో అక్రమ నిర్మాణాల దందా" అనే కథనానికి స్పందించిన మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) యాదగిరి సుడిగాలి పర్యటన చేపట్టి, అనుమతులు లేని నిర్మాణ పనులను నిలిపివేయించారు.మన్నాసన్పల్లి పరిధిలోని సర్వే నంబర్లు 189 తదితర సర్వే నంబర్లలో, రఘునాథ్ డెవలపర్స్‌కు సంబంధించిన వెంచర్‌తో పాటు లక్ష్మారెడ్డిగూడ గేట్ సమీపంలోని ఉన్న వెంచర్ ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. సంబంధిత అనుమతులు లేకుండా చేపడుతున్నట్లు గుర్తించిన నిర్మాణ పనులను నిలిపివేయాలని ఆదేశించారు.

అనుమతులు లేకుంటే చర్యలు

తప్పవు: ఎంపీఓ యాదగిరి

ఈ సందర్భంగా ఎంపీఓ యాదగిరి మాట్లాడుతూ, పంచాయతీ నుంచి అవసరమైన అనుమతులు పొందకుండా ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెంచర్ యజమానులు ముందుగా అన్ని అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

వార్తా కథనంతో కదిలిన యంత్రాంగం!

గ్రామాల్లో అనుమతులు లేని నిర్మాణాలు, వెంచర్ల వ్యవహారాలపై పత్రికల్లో కథనాలు వెలువడినప్పుడు అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, నిర్మాణ పనులు నిలిపివేయడంతోపాటు సంబంధిత వెంచర్లకు అవసరమైన అనుమతులు ఉన్నాయా? నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారా? అనే అంశాలపై స్థానికంగా చర్చ జరుగుతోంది.ఈ పర్యటనలో ఎంపీఓ యాదగిరి వెంట పంచాయతీ కార్యదర్శి స్వాతి, గ్రామ సర్పంచ్ రామ్‌చందర్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

మనసానిపల్లిలో నిర్మాణాల దందా!

- సర్వే నంబర్ 189లో ఫామ్‌హౌస్.. - ఎకరం భూమిలో భారీ భవనాల పిల్లర్లు!

- నాలా కన్వర్షన్, పంచాయతీ అనుమతులపై నిగ్గు తేల్చేదెప్పుడు?

- గతంలో నోటీసులకే పరిమితమైన చర్యలు..

- ఇప్పుడు కార్యదర్శి హెచ్చరికలతో సరిపెడతారా?

- కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్

అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం కమిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం

- మహదేవపల్లిలో పూజా కార్యక్రమంతో పనులు ప్రారంభం.- లక్ష్మి పోచయ్య

కల్హేర్, అక్టోబర్ 30, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలం మహదేవపల్లి గ్రామంలోని అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం కమిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ లక్ష్మి పోచయ్య ఆధ్వర్యంలో శివాలయం సమీపంలో నిర్మించనున్న కమిటీ హాల్‌కు గురువారం పూజా కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు.అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టే భక్తులకు, స్వామి మాలధారణ సమయంలో ప్రత్యేక పూజలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ కమిటీ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్మాణానికి చర్యలు చేపట్టడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుల లక్ష్మయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి జన్మదిన వేడుకలు

- సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచిన పార్టీ శ్రేణులు

జహీరాబాద్, అక్టోబరు 30(ప్రజా జ్యోతి న్యూస్)

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి జన్మదిన వేడుకలను జహీరాబాద్ పట్టణంలో పార్టీ శ్రేణులు, నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. తమ నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని కేవలం సంబరాలకే పరిమితం కాకుండా, ప్రజలకు ఉపయోగపడేలా పలు సామాజిక, సేవా కార్యక్రమాలను చేపట్టి ఆదర్శంగా నిలిచారు. ఈ వేడుకల్లో భాగంగా నాయకులు జహీరాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. అక్కడ వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజల కోసం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి విజయ వంతంగా నిర్వహించారు. సమాజానికి ప్రాణదానం చేసే ఉద్దేశ్యంతో స్థానికంగా ఉన్న వాసవీ కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఒక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో యువకులు,కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సేవా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ యునూస్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పి.శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, కౌన్సిలర్లు జమిలాలొద్దిన్, శ్రీధర్ రెడ్డి, మహ్మద్ జాఫర్, జావిద్, అరుణ్ కుమార్, అక్కాని, అక్రం, జహీంగిర్, నిజాం, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్

రెడ్డి,యూత్ కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, రవీందర్ చౌహన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్

బబ్లూ, ఎస్టీ సెల్ పార్లమెంట్ కోఆర్డి నేటర్ రాజు నాయక్, ఎన్ఎస్ యుఐ ఆధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఆయా మండలాల అధ్యక్షులు సునీల్, సుభాష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్తర్ గోరి, అశ్విన్ పాటిల్, ఇమామ్ పటేల్, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, బర్కత్, సంతోష్ రెడ్డి, జగదీశ్, రాములు, పాండు యాదవ్, పవన్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దళితులపై దాడులను ఆపండి

- పౌర హక్కుల దినోత్సవం జరపండి

- ఆర్డీవోకు ప్రజాసంఘాల వినతి పత్రం అందజేత

నర్సాపూర్ 30 అక్టోబర్ (ప్రజా జ్యోతి)

దళితుల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి పౌర హక్కుల దినోత్సవం జరపాలని నర్సాపూర్ ఆర్టీవోకు ప్రజాసంఘాల నాయకులు విన్నవించారు.శుక్రవారం నాడు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్,మాల కోఆర్డినేషన్ ఫోరం మెదక్ జిల్లా ఇంచార్జ్ కల్లూరి సంజీవ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు,ఎం సి ఎఫ్ జిల్లా నాయకులు శివ, నరేందర్ లు నర్సాపూర్ ఆర్డిఓ రామకృష్ణను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నర్సాపూర్ డివిజన్ శివంపేట మండలం నవాబుపేట గ్రామంలో బతుకమ్మ పండుగ నాడు దళితులపై దాడులు చేసిన నిందితులను అరెస్ట్ చేయాలని కోరారు.జిల్లాలో వరుసగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు జస్టిస్ పున్నయ్య సిఫారసు ప్రకారం ప్రతినెల చివరన ఒక గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం జరిపి చట్టాలు కుల వివక్ష తదితర అంశాలపై అవగాహన కల్పించాలని కోరారు.కులమత్తు భేదాలు పాటించకుండా ప్రజలందరూ సోదరుభావంతో కలిసిమెలిసి జీవించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ పౌర హక్కుల దినోత్సవం నామమాత్రంగా జరపకుండా ప్రణాళిక బద్ధంగా ప్రజలందరూ పాల్గొనే విధంగా జరపాలని విధిగా మండల తాహ సిల్దార్, ఎస్సైలు విధిగా పాల్గొనే విధంగా ఆదేశాలను జారీ చేయాలని కోరారు. ఇందుకు ఆర్డిఓ సానుకూలంగా స్పందించారు.

త్రిబుల్ ఆర్ రోడ్ గిరిజన భూ నిర్వాసితులకు

పునరావసం కల్పించాలి

త్రిబుల్ ఆర్ రోడ్ నిర్మాణం,కాలేశ్వరం ప్రాజెక్టు లో రెండుసార్లు భూములు కోల్పోతున్న గిరిజన భూ నిర్వాసితులకు భూసేకర చట్టం 2013 ప్రకారం పునరావసం కింద ఉద్యోగాలు కల్పించాలని,భూమికి

భూమి ఇవ్వాలని మార్కెట్ ధర కు మూడింత?

వైభవంగా పోచమ్మ తల్లి ప్రాణప్రతిష్ఠ

- వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు..

- పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు

గుమ్మడిదల(ప్రజాజ్యోతి)

గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉత్సవాల్లో భాగంగా వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ వేదమూర్తులు అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వి. ఆదర్శ్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. మూడు రోజులుగా జరుగుతున్న ప్రతిష్ఠ మహోత్సవాలతో కొత్తపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా భక్తులు పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలు, భక్తులు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల సత్తయ్య, ఉప సర్పంచ్ రామేశ్వరి ఉమారెడ్డి, అనంతారం సర్పంచ్ కొమ్ము శీను, తొంట అంజయ్య, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోతుల బొగుడ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి ఎంపిక కావడం ఎంతో గర్వకారణం

వట్టిపల్లిప్రజా జ్యోతి అక్టోబర్ 30

సంగారెడ్డి జిల్లా?వట్పల్లి మండలంలోని పోతులబొగుడ గ్రామంలో గల తెలంగాణ మోడల్ పాఠశాల టీ. జి. ఎం. ఎస్. నందు 7 వ తరగతి చదువుతున్న =. స్ఫూర్తి అనే విద్యార్థి .పి ఎం. ఎస్ హెచ్ ఆర్ ఐ లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రాఫ్ట్. వేస్ట్ . టు.వెల్త్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ?ఈ ఎంపిక పట్ల పాఠశాల. ప్రిన్సిపల్ . ఎం. దీన మరియు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

కళా ప్రతిభకు 'సాధన' వేదిక

- సంగీతం, నృత్యం, నాటక ప్రదర్శనలతో ఆకట్టుకున్న విద్యార్థులు

- సృజనాత్మకతకు పట్టం.. - అభ్యసన ప్రగతికి అద్దం పట్టిన 'సాధన--2026'

పటాన్ చెరు(ప్రజాజ్యోతి)

పుస్తకాల్లోని పాఠాలతో పాటు కళల ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను ప్రదర్శిస్తూ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. సంగీతం, నృత్యం, నాటకం, దృశ్యకళల సమ్మేళనంగా సాగిన 'సాధన--2026' వర్ధమాన కళాకారులకు చక్కని వేదికగా నిలిచింది. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌కు చెందిన లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని డాన్స్ స్టూడియోలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

విభిన్న కళారూపాల్లో ప్రదర్శనలు

సాధన--2026లో భాగంగా ఐచ్ఛిక కోర్సుల ద్వారా వివిధ కళారూపాలను అభ్యసిస్తున్న విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి, నాటకం, దృశ్యకళల్లో తాము నేర్చుకున్న అంశాలను ఆవిష్కరించారు. అధ్యాపకుల మార్గదర్శకత్వంలో బృందాలుగా ఏర్పడిన విద్యార్థులు తమ కళాత్మక నైపుణ్యాలు, సృజనాత్మకత, శిక్షణ ద్వారా సాధించిన ప్రగతిని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. సంగీత ప్రదర్శనలకు మృదంగంపై చంద్రకాంత్, వయోలిన్‌పై వాసు శాస్త్రి వాయిద్య సహకారం అందించారు.

ఆత్మవిశ్వాసానికి బాటలు

విద్యార్థులకు ప్రత్యక్ష వేదికపై ప్రదర్శనలు ఇచ్చే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. ప్రత్యక్ష సంగీత సహకారంతో ప్రదర్శనలు ఇవ్వడం ద్వారా విద్యార్థులు వేదికపై తమ ప్రతిభను మెరుగుపరుచుకోవడంతో పాటు ఆత్మవిశ్వాసం, సంగీత సమన్వయం, ప్రదర్శనా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం పొందారు.

మూల్యాంకనంలో భాగంగా..

విద్యార్థుల మధ్యంతర మూల్యాంకనంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం వారి అభ్యసన ఫలితాలు, సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలను అంచనా వేయడానికి దోహదపడింది. విద్యార్థుల ప్రదర్శనలకు అధ్యాపకులు, తోటి కళా విద్యార్థుల నుంచి ప్రశంసలు లభించాయి. అనుభవపూర్వక అభ్యసనానికి ప్రాధాన్యమిస్తూ, భావితర కళాకారులను ప్రోత్స హించడంలో గీతం సంస్థ నిబద్ధతను 'సాధన--2026' మరోసారి చాటిచెప్పింది.

గుర్తుతెలియని వ్యక్తి గుర్తించండి

- సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స

-ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి

అమీన్‌పూర్(ప్రజాజ్యోతి)

బీరంగూడలోని జెనెసిస్ హైస్కూల్ సమీపంలో అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని వృద్ధుడు ప్రస్తుతం సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సుమారు 60 నుంచి 70 ఏళ్ల వయస్సు ఉన్న ఈ వ్యక్తి తన పేరు, చిరునామా, కుటుంబ వివరాలను వెల్లడించలేకపోతుండటంతో అతని ఆచూకీ గుర్తించేందుకు అమీన్‌పూర్ పోలీసులు ప్రజల సహకారం కోరుతున్నారు.

ఫిట్స్ రావడంతో ఆసుపత్రికి తరలింపు

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు వారం రోజుల క్రితం సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న బీరంగూడ, జెనెసిస్ హైస్కూల్ సమీపంలోని రోడ్డుపై ఓ వ్యక్తి ఫిట్స్ రావడంతో పడిపోయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అతడిని వైద్య చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నప్పటికీ, తన వ్యక్తిగత వివరాలు చెప్పలేని పరిస్థితిలో ఉన్నాడు.

గుర్తులు ఇవే..

గుర్తుతెలియని వ్యక్తి వయస్సు సుమారు 60--70 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నల్లని శరీర ఛాయ, నలుపు-తెలుపు రంగు కలిసిన జుట్టు, తెల్లని గడ్డం ఉన్నాయి. ఘటన సమయంలో నీలం రంగు రౌండ్‌నెక్ టీ-షర్ట్ ధరించి ఉన్నట్లు వెల్లడించారు.

సమాచారం తెలిస్తే సంప్రదించండి

ఈ వ్యక్తి వివరాలు తెలిసిన వారు, తమ కుటుంబ సభ్యులు లేదా బంధువులు తప్పిపోయి ఉండి ఇతడే అయి ఉంటాడని అనుమానం ఉన్నవారు వెంటనే అమీన్‌పూర్ పోలీసులను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. సంబంధిత వ్యక్తి ఆచూకీ గుర్తించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

సంప్రదించాల్సిన నంబర్లు:

- ఎస్‌హెచ్‌ఓ, అమీన్‌పూర్: 8712656728
- ఎస్ఐపీ, అమీన్‌పూర్: 8712581445
- అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్: 8712661842

బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

- వేధింపులు ఎదురైతే భయపడొద్దు..- ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

- వివేకానంద పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన కల్పించిన జడ్జి తేజశ్రీ

జిన్నారం(ప్రజాజ్యోతి)

బాలల భద్రతకు చట్టాలు రక్షణ కవచంగా నిలుస్తాయని, విద్యార్థులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండటంతో పాటు ఎలాంటి వేధింపులు ఎదురైనా మౌనంగా ఉండకుండా ధైర్యంగా సంబంధిత పెద్దలకు తెలియజేయాలని జిన్నారం జూనియర్ సివిల్ జడ్జి పట్లోళ్ల తేజశ్రీ సూచించారు. జిన్నారంలోని వివేకానంద పాఠశాలను సందర్శించిన ఆమె విద్యార్థులకు బాలల హక్కులు, రక్షణ చట్టాలు, వ్యక్తిగత భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పోక్సో చట్టంపై అవగాహన

ఈ సందర్భంగా జడ్జి తేజశ్రీ మాట్లాడుతూ బాలలపై లైంగిక నేరాలను నిరోధించేందుకు పోక్సో చట్టం కీలకమని వివరించారు. బాలలకు రాజ్యాంగం, చట్టాలు కల్పించిన హక్కులు, వారి రక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేశారు. వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, అసభ్యకర ప్రవర్తన లేదా వేధింపులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పెద్దలకు తెలియజేయాలని సూచించారు.

భయపడకుండా సహాయం కోరాలి

బాలలపై జరిగే వేధింపులను నిర్లక్ష్యం చేయకూడదని, సమస్యను దాచిపెట్టకుండా సకాలంలో సహాయం కోరాలని విద్యార్థులకు

సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బాలల రక్షణకు అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్ లు సంబంధిత వ్యవస్థల ద్వారా ఎలా సహాయం పొందవచ్చో వివరించారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చట్టాలపై పరిజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు.

విద్యార్థులకు విలువైన మార్గదర్శనం

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు బాలల హక్కులు, బాధ్యతలు, వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగింది. కార్యక్రమాన్ని నిర్వహించి విలువైన సూచనలు అందించిన జడ్జి పట్లోళ్ల తేజశ్రీకి పాఠశాల కరస్పాండెంట్ కర్ణ సాగర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

మోడిఫైడ్ సైలెన్సర్లతో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- నర్సాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి

నర్సాపూర్ 30 అక్టోబర్ (ప్రజా జ్యోతి)

పట్టణంలో అతివేగంగా వాహనాలు నడుపుతూ,వాహనాలకు నిబంధనలకు విరుద్ధంగా మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని భారీ శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై శుక్రవారం నాడు నర్సాపూర్ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో నర్సాపూర్ పట్టణానికి చెందిన సిద్దేశ్వర్ స్వామి అనే వ్యక్తి రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌ను అతివేగంగా నడుపుతూ,మోడిఫైడ్ సైలెన్సర్ ద్వారా అధిక శబ్దం చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నట్లు గుర్తించి అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం అతనికి కౌన్సెలింగ్ నిర్వహించి,నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన సైలెన్సర్‌ను తొలగించి, అసలు సైలెన్సర్‌ను అమర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఎవరైనా తమ వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చుకుని భారీ శబ్దాలు చేస్తూ రోడ్లపై తిరిగినా,అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడిపినా ఉపేక్షించేది లేదు.అలాంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయడంతో పాటు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాంమని హెచ్చరించారు అదేవిధంగా ముఖ్యంగా యువత తమ వాహనాలకు అనధికారికంగా సైలెన్సర్లు మార్చడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా శబ్దాలు చేయడం వంటి చర్యలకు స్వస్తి పలకాలి. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు,ముఖ్యంగా వృద్ధులకు,చిన్నపిల్లలకు మరియు రోగులకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.పోలీసుల హెచ్చరిక ఇకపై

మోడిఫైడ్ సైలెన్సర్లతో పట్టుబడితే కేవలం కౌన్సెలింగ్‌తో సరిపెట్టకుండా,చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వాహనదారులు ఇప్పటికైనా తమ పద్ధతి మార్చు?

తెలంగాణ కుమ్మర సంఘం సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు నడికుడ జయంత్ రావు ఆదేశాల మేరకు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుమ్మరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి సాయిలు బొమ్మారెడ్డి గూడెం ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని శివ బంకట్ హాల్‌లో సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన కుమ్మర కులస్తుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులుగా కుమ్మరి రామచందర్, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి రమేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుమ్మరి పరమేశ్వర్, అసోసియేట్ అధ్యక్షులుగా కుమ్మరి నారాయణ దాసు, కోశాధికారిగా కుమ్మరి వెంకటేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ.. కుమ్మరి వృత్తికి వేల సంవత్సరాల చరిత్ర ఉందని, మట్టికి ప్రాణం పోసే కుమ్మరి సమాజం నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాలో సుమారు 45 వేల మంది కుమ్మరులు ఉన్నప్పటికీ ఐక్యత లోపించడం వల్ల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. జిల్లాలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా అందరూ కలిసి స్పందించేలా సంఘాన్ని ఒక కుటుంబంలా తీర్చిదిద్దుతామని తెలిపారు. సంప్రదాయ కుమ్మరి వృత్తిని ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చేయడంతో పాటు కుమ్మరి కార్పొరేషన్ ద్వారా ఆధునిక బట్టీలు, విద్యుత్ చక్రాలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. కుండల తయారీతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఫ్లవర్ పాట్స్, వాటర్ బాటిల్స్ వంటి ఉత్పత్తుల తయారీపై దృష్టి సారిస్తామన్నారు. అలాగే కుమ్మరి సమాజంలోని పిల్లలకు నాణ్యమైన విద్య అందించి ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లుగా ఎదిగేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు, స్కాలర్‌షిప్‌లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడంతో పాటు ప్రతి మండలంలో కనీసం పది మంది విద్యార్థుల విద్యాభివృద్ధికి సంఘం తరఫున కృషి చేస్తామన్నారు. కుమ్మరులకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించాలని, సర్పంచ్ నుంచి ఎంపీపీ, జడ్పీటీసీ వరకు రాజకీయ పదవుల్లో సముచిత ప్రాతినిధ్యం దక్కేలా ఐక్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కుమ్మరి కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వడ్డీ లేని రుణాలు, రెండు ఎకరాల భూమి, ఇంటి స్థలాలు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. కుమ్మరి సంఘం కేవలం సమావేశాలు, తీర్మానాలకే పరిమితం కాకుండా కష్టాల్లో ఉన్న ప్రతి కుమ్మరి కుటుంబానికి అండగా నిలిచేలా పనిచేస్తుందని నూతన కమిటీ నాయకులు స్పష్టం చేశారు. ఈ ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులకు, వివిధ మండలాలు, గ్రామాల కుమ్మర కులస్తులకు నూతన కమిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

యాసంగిలో వరి సాగు వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే ముద్దు!

- ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కల్పించాలి
- విత్తన, ఎరువుల డీలర్లు కీలక పాత్ర పోషించాలి
- జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్

కల్హేర్ నారాయణఖేడ్ , అక్టోబర్ 30, ప్రజాజ్యోతి:

రాబోయే యాసంగి సీజన్‌లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండి, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి కె. శివప్రసాద్ సూచించారు. శుక్రవారం నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ స్థాయి యాసంగి సన్నాహక సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, విత్తనాలు, ఎరువుల డీలర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలున్నాయని తెలిపారు. భవిష్యత్తులో తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన పరిస్థితి ఉన్నందున సాగునీటి ప్రాజెక్టులు, భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగును యాసంగిలో చేపట్టకుండా రైతులు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంలో విత్తన, ఎరువుల డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వరి విత్తనాల కోసం వచ్చే రైతులకు నీటి కొరత పరిస్థితులను వివరించి, తక్కువ నీటితో పండే పంటల సాగు వైపు ప్రోత్సహించాలని కోరారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో యాసంగి వరి విత్తనాల విక్రయాలు చేపట్టవద్దని డీలర్లకు స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆరుతడి పంటలైన శనగ, కుసుమ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. ఈ సమావేశంలో నారాయణఖేడ్ ఏడీఏ ప్రవీణ్ చారితో పాటు నారాయణఖేడ్, కల్హేర్, మనూరు, నిజాంపేట్, కంగ్టి, సిర్గాపూర్ మండలాల వ్యవసాయ అధికారులు, డివిజన్ పరిధిలోని విత్తనాలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా అంబటి ప్రశాంత్ నియామకం

జహీరాబాద్, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొప్పరి హరికిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి సంఘం ప్రతినిధుల సమావేశంలో సంగారెడ్డి జిల్లా పద్మశాలి యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా అంబటి ప్రశాంత్ ను ఏకగ్రీవంగా నియ మించడం జరిగింది. ఈ నూతన నియామక సమావేశంలో అఖిల భారత వైద్యుల విభాగం జాతీయ అధ్యక్షుడు సోమ చంద్రశేఖర్, పద్మశాలి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురా లు గంజి మంజులత, పద్మశాలి జిల్లా కార్యదర్శి కర్దాస్ ప్రేమ్ కుమార్, పద్మశాలి యువజన సంఘం మాజీ అధ్యక్షుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పం శ్రీకాంత్, పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమ అనిల్, జహీరాబాద్ యువజన సంఘం అధ్యక్షుడు బండి వెంకట్, ప్రధాన కార్యదర్శి నాగారం పరమేష్, కోశాధి కారి గద్దె నరసింహులు, ఉపాధ్యక్షులు గడ్డం రాజేష్, క్యాథరి శీను, గుర్రం జగన్నాథ్, గున్నాల వినోద్, గాజుల రామకృష్ణ తో పాటు పద్మశాలి సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, యువజన సంఘం నాయకులు మరియు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అయ్యాచార దీక్షల మహోత్సవం

- సిద్ధేశ్వరాలయంలో

జంగమ సమాజం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

జహీరాబాద్, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)

పట్టణంలోని సిద్ధేశ్వరా లయంలో జంగమ సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యాచార దీక్షల మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు నిర్వహించ నున్న ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా శుక్రవారం తొలిరోజు ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, దీక్షా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహోత్సవంలో భాగంగా ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పంచాచార్యులు,అష్టదిక్పాలకు లకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు నవగ్రహాది సర్వదేవతల హవనాలను వేదోక్తంగా చేపట్టారు. పూజా కార్యక్రమాల అనంతరం ధనసిరి హీరేమట్ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి ఆధ్వర్యంలో అయ్యాచార దీక్షల కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీక్షాపరులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మహాస్వామి వారు భక్తులకు తీర్థప్రసాదా లను అందజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. జంగమ సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవాలు మరో రోజులపాటు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, అయ్యాచార దీక్షాపరులు, జంగమ సమాజం ప్రతినిధులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం..

రైతులు అప్రమత్తంగా ఉండాలి

- ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

- తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలి -- ఏడీఏ ప్రవీణ్ చారి

కల్హేర్ , అక్టోబర్ 30, ప్రజాజ్యోతి:

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని, వర్షపాతం తగ్గి వర్షాభావ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉన్నందున రైతులు ముందస్తుగా అప్రమత్తం కావాలని నారాయణఖేడ్ వ్యవసాయ సహాయ సంచాలకుడు (ఏడీఏ) ప్రవీణ్ చారి సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంపై వాతావరణ మార్పుల ప్రభావం పడే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు పంటల సాగు విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సంప్రదాయ పద్ధతుల్లో ఒకే రకమైన పంటలను సాగు చేయడం కంటే ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపడం అవసరమన్నారు. ముఖ్యంగా వరి సాగుకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుందని, వర్షాలు సకాలంలో కురవకపోతే పంటల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా పెట్టుబడులు నష్టపోయే ప్రమాదం ఉంటుందని వివరించారు. అందువల్ల నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు.

తక్కువ నీటితో అధిక ప్రయోజనం

నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏడీఏ సూచించారు. కందులు, పెసలు, మినుములు, శనగలు, జొన్నలు, సజ్జలు వంటి పంటలను భూమి స్వభావం, నేలలోని తేమ, స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు సాగు ఖర్చులను నియంత్రించుకోవచ్చని పేర్కొన్నారు.

ముందస్తు ప్రణాళికతోనే సాగు

రైతులు పంటలు వేసే ముందు తమ పొలాల్లో నీటి లభ్యత, భూసారం, విత్తనాల నాణ్యత, సాగు ఖర్చులు, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలను పరిశీలించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవడం ద్వారా అనుకోని నష్టాలను కొంతవరకు నివారించవచ్చన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలు, సలహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సాగు పద్ధతుల్లో అవసరమైన మార్పులు చేసుకోవాలని కోరారు.

నీటి సంరక్షణకు ప్రాధాన్యత

వ్యవసాయంలో నీటిని పొదుపుగా వినియోగించడం ప్రతి రైతు బాధ్యతగా భావించాలని ప్రవీణ్ చారి పేర్కొన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలో ఇంకేలా చర్యలు తీసుకోవాలని, పొలాల్లో తేమను కాపాడుకునే పద్ధతులను పాటించాలని సూచించారు. అవసరాన్ని బట్టి బిందు సేద్యం, తుంపర సేద్యం వంటి ఆధునిక నీటి వినియోగ పద్ధతులను అనుసరించడం వల్ల నీటి ఆదా సాధ్యమవుతుందని తెలిపారు.ఎల్‌నినో ప్రభావం ఉంటుందనే ఆందోళనతో కాకుండా ముందస్తు అవగాహన, సరైన పంటల ఎంపిక, శాస్త్రీయ సాగు పద్ధతులతో రైతులు నష్టాలను తగ్గించుకోవాలని ఆయన సూచించారు. వాతావరణ మార్పులపై అవగాహన కలిగి ఉండి, వ్యవసాయ శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతూ సాగు చేపట్టాలని నారాయణఖేడ్ ఏడీఏ ప్రవీణ్ చారి రైతులకు విజ్ఞప్తి చేశారు..

కేంద్ర విధానాలపై సమరానికి ఢిల్లీకి కాంగ్రెస్ శ్రేణులు

చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గ మండల అధ్యక్షుల పయనం

వట్పల్లి, అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి):

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు.నియోజకవర్గంలోని ఏడు మండలాలు, పట్టణానికి చెందిన నూతన మండల అధ్యక్షులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. వారితో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య, ఇతర జిల్లా నాయకులు ఢిల్లీ పయనమయ్యారు .వట్‌పల్లి నుంచి వజనాల విశ్వాస్, అందోల్ నుంచి గంగాధర్ అశోక్, మునిపల్లి నుంచి లింగన్నగారి సతీష్ కుమార్, చౌటకూర్ నుంచి బోడపట్ల గణేష్, పుల్కల్ నుంచి మల్లన్నగారి దుర్గారెడ్డి, రాయికోడ్ నుంచి పట్లోళ్ల కేదారినాథ్ పాటిల్, అందోల్-జోగిపేట పట్టణం నుంచి డి.జి. వెంకటేశం ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఉన్నారు.ాతీయ స్థాయి కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నిరసన గళాన్ని వినిపించనున్నారు. నూతన మండల అధ్యక్షుల భాగస్వామ్యంతో అందోల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో రాజకీయ ఉత్సాహం నెలకొంది.

కుమ్మరి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తుర్కపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ సంగారెడ్డి జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్ని

కుమ్మరుల ఐక్యత, వృత్తి అభివృద్ధికి కృషి చేస్తాం: సంఘం నాయకులు

కల్హేర్ /నారాయణఖేడ్, అక్టోబర్ 30, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు నడికుడ జయంత్‌రావు ఆదేశాల మేరకు సంగారెడ్డిలోని శివ బంకట్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా కమిటీని ప్రకటించారు.రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుమ్మరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమ్మరి సాయిలు బొమ్మారెడ్డిగూడెం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన కుమ్మరి కులస్తులు హాజరయ్యారు.నూతన జిల్లా కమిటీ వివరాలు :- జిల్లా అధ్యక్షుడిగా కుమ్మరి రామచందర్ (గణపూర్, పటాన్‌చెరు మండలం).- ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి రమేష్ బాబు (కాశీపూర్, కంది మండలం)- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తుర్కపల్లి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి పరమేశ్వర్-.అసోసియేట్ అధ్యక్షుడిగా.కుమ్మరి నారాయణదాసు (కౌన్సిలర్, ఇస్నాపూర్)- .కోశాధికారిగా కుమ్మరి వెంకటేష్ (కనుకుంట, గుమ్మడిదల మండలం)ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో సుమారు 45 వేల మంది కుమ్మరి కులస్తులు ఉన్నప్పటికీ ఐక్యత లోపించిందని, ఇకపై అందరూ ఒక కుటుంబంలా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కుమ్మరి వృత్తిని ఆధునీకరించేందుకు ఆధునిక బట్టీలు, ఎలక్ట్రిక్ చక్రాలు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు, కుమ్మరి కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షల వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. అలాగే భూమి, ఇంటి స్థలాల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు.కుమ్మరి కులస్తులు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంతోపాటు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సంఘం కృషి చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా కమిటీ ఎన్నికకు సహకరించిన కులబాంధవులందరికీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

మహనీయుల విగ్రహాల వద్ద అక్రమ ఫుట్‌పాత్ వ్యాపారాలా?

విగ్రహాల స్థలాన్ని ఆక్రమిస్తే సహించేది లేదు!అనుమతులు లేని షెడ్లను వెంటనే తొలగించాలి

మున్సిపల్ కమిషనర్ స్పందించాలి.. బహుజన సంఘం నాయకుడు బిక్షపతి డిమాండ్

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: గ్రేడ్‌వన్ మున్సిపాలిటీలో ఫుట్‌పాత్ వ్యాపారుల ఆక్రమణలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు అనుమతులు లేకుండానే ఫుట్‌పాత్ స్థలాలను ఆక్రమిస్తున్నారని బహుజన సంఘం నాయకుడు బిక్షపతి ఆరోపించారు. ముఖ్యంగా కొత్త బస్టాండ్ సమీపంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల పరిసరాల్లో అక్రమ షెడ్ల నిర్మాణాలు చేపట్టడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసి పదేళ్లు గడిచిందని, అప్పటి నుంచి రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తూ నివాళులర్పిస్తున్నారని తెలిపారు. సమాజానికి మహనీయులు అందించిన సేవలు, ఆశయాలను నేటి తరాలకు తెలియజేయాల్సిన పవిత్ర ప్రదేశాల్లో వ్యాపార కార్యకలాపాలు, అక్రమ నిర్మాణాలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గతంలో రోడ్డు విస్తరణ పనుల సమయంలో పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను తొలగించే పరిస్థితి ఏర్పడగా, పూలే సంఘం ప్రతినిధులు పోరాటం చేసి ప్రస్తుత స్థలంలో విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారని గుర్తుచేశారు. అప్పటి జిల్లా కలెక్టర్‌ను కలిసి స్థలం కేటాయించాలని కోరగా, ఆర్అండ్‌బీ శాఖకు చెందిన సుమారు 150 గజాల స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. కలెక్టర్ స్వయంగా స్థలాన్ని పరిశీలించి అంగీకరించడంతో విగ్రహాలను ప్రతిష్ఠించారని, అప్పటి మంత్రి హరీశ్‌రావు సహా పలువురు ప్రజాప్రతినిధులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారని వివరించారు.అయితే ప్రస్తుతం ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఉన్నప్పటికీ కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్లు నిర్మిస్తున్నారని ఆరోపించారు. మహనీయుల విగ్రహాల వద్ద ఖాళీ స్థలాలను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించేందుకు ప్రయత్నించడం, అనధికార నిర్మాణాలు చేపట్టడం ఆమోదయోగ్యం కాదన్నారు.

మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నట్లు?

పట్టణంలో ఫుట్‌పాత్ ఆక్రమణలు పెరుగుతున్నా మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బిక్షపతి ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన షెడ్లను వెంటనే తొలగించాలని, విగ్రహాల పరిసరాలను ఆక్రమణల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఇప్పటికైనా స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మహనీయుల విగ్రహాలు గౌరవానికి ప్రతీకలు.. వ్యాపారాలకు అడ్డాలు కావు!

మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలు కేవలం విగ్రహాలు మాత్రమే కాదని, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కులు, విద్య, ఆత్మగౌరవ పోరాటాలకు ప్రతీకలని బిక్షపతి పేర్కొన్నారు. అలాంటి మహనీయుల విగ్రహాల వద్ద ఆక్రమణలకు తావివ్వకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆక్రమణలు తొలగించే వరకు పోరాటం!

విగ్రహాల స్థలాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, అనుమతులు లేని షెడ్ల నిర్మాణాలను వెంటనే నిలిపివేసి ఇప్పటికే నిర్మించిన షెడ్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని బిక్షపతి డిమాండ్ చేశారు. మహనీయుల విగ్రహాల స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాలను సహించేది లేదని, అధికారులు స్పందించకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

కల్హేర్‌లో లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమం - మహిళల హక్కులు, గృహ హింస నివారణపై అవగాహన

కల్హేర్, అక్టోబర్ 30, ప్రజాజ్యోతి:
సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలో మహిళా సంఘాల సభ్యులకు లింగ సమానత్వం (జెండర్ ఈక్వాలిటీ) అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా హెచ్‌డీ ఏపీఎం వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషుల మధ్య సమానత్వం, మహిళల హక్కులు, గృహ హింస నివారణ, లింగ వివక్ష నిర్మూలన, బాలికల విద్య, మహిళల గౌరవం, సమాజంలో మహిళల సమాన భాగస్వామ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలని, లింగ వివక్షకు తావులేకుండా సమాన హక్కులు, గౌరవంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమంలో కల్హేర్, సిర్గాపూర్ మండలాల ఏపీఎంలు సరిత, వంశీకృష్ణ, జిల్లా హెచ్‌డీసీసీ జగదేవి, మహిళా సంఘాల జెండర్ రిసోర్స్ సభ్యులు, కల్హేర్, సిర్గాపూర్ మండల సమాఖ్యల ప్రతినిధులు, పదాధికారులు, సీసీలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి

జహీరాబాద్, అక్టోబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)
సురక్ష బచపన్ అభియాన్ లో భాగంగా సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి బ్లెస్సి బీబీఆర్ పాఠశాలలో బాలలకు చట్టాలపై అవగాహన సదస్సులను నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన చట్టాలపై వివరించారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువుపై శ్రద్ధ వహించి చక్కగా చదువుకో వాలని, క్రమశిక్షణతో ఉండాలని, పెద్దలను తోటివారిని గౌరవించా లని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థినులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆలక్ష సాధనకు ఉపాధ్యాయుల సహకారం తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని సూచించారు. విద్యార్థులు ఎలాంటి వ్యసనాలకు లోను కాకుండా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినులు సెక్సువల్ ఆఫెన్సెస్ పైన తప్పకుండ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహ నిరోధక చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, ప్రొటెక్షన్ అఫ్ సెక్సువల్ ఆఫెన్సెస్ పై విస్తృతంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదు లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.